క్లుప్తంగా

తాడ్వాయి ఎంపీపీ కాంగ్రెస్‌లో చేరిక



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ఎంపీపీ కొడిరవి బీఆర్ఎస్ పార్టీనుంచి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్‌కు సన్మానం



బీబీపేట : ఇటీవల జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఇన్‌చార్జి చైర్మెన్‌గా బాధ్యతలు తీసుకున్న ఏదుల్ల ఇంద్రసేనారెడ్డిని శుక్రవారం ఆర్‌బీవీఆర్ఆర్ విద్యాపరిషత్ ట్రస్ట్ చైర్మెన్ నాగర్తి చంద్రారెడ్డి, సభ్యులు బీబీపేటలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కొలిమి రాజ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బానాల మల్లారెడ్డి, కార్యదర్శి ధర్మారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువ సమ్మేళనానికి తరలిన నాయకులు



దోమకొండ : కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బీజేపీ యువమోర్చా యువ సమ్మేళనానికి శుక్రవారం మండలానికి చెందిన బీజేవైఎం నాయకులు తరలివెళ్లారు. తరలిన వారిలో బీజేవైఎం నాయకులు కంది మనోజ్‌కుమార్, పట్నం రాము తదితరులున్నారు.
బీబీపేట: బీజేపీ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ యువ సమ్మేళనానికి శుక్రవారం మండల బీజేపీ, బీజేవైఎం నాయకులు బయల్దేరి వెళ్లారు. బీజేవైఎం మండలాధ్యక్షుడు పోసు శివకుమార్, సంతోష్, దేవరాజ్, అరవింద్, గంగారెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

అనాథ యువతికి ఆర్థికసాయం




భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్‌కు చెందిన అనాథ యువతి వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి రూ. 35వేల ఆర్థి కసాయాన్ని శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన శామర్తి అనురాధకు తల్లిదండ్రులు లేరు. దీంతో అమె వివాహ నిమిత్తం రూ. 35వేలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, సిద్దరాములు లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి సి ద్ధరాములు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పిట్లం(జుక్కల్): జొన్న కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకొవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషన్ పెర్కొన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ప్రభుత్వం జొన్న క్వింటల్‌కు రూ. 3,180 ఇస్తుందన్నారు. ఏఈవో లావణ్య, వీణ, సీఈవో సంతోష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఉపాధి హామీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వీరయ్య అనే ఉద్యోగి కాంగ్రెస్ ఆధ్వర్యంలో శంకరంపేట్‌లో జరిగిన సభకు తరలివెళ్లారు. ఎలాంటి పార్టీ కార్యక్రమాల్లో ఉద్యోగులు పాల్గొనకూడదని ఎన్నికల నిబంధనల్లో ఉన్నప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్ కాంగ్రెస్ సభకు వెళ్లడం సర్వత్రా చర్చనీయంశంగా మారింది.

కుస్తీమే సవాల్..

- పోటీల్లో సత్తా చాటిన మహిళా మల్లయోధులు
- విజేతలకు బహుమతులందించిన ఎమ్మెల్యే పోచారం



విజేతలకు నగదు బహూకరిస్తున్న ఎమ్మెల్యే పోచారం



కుస్తీ పోటీల్లో తలపడుతున్న మహిళా మల్లయోధులు

బాన్సువాడ : పట్టణంలోని బేతాళస్వామి జాతరలో భాగంగా రెండవ రోజు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుస్తీ పోటీలు నిర్వహించారు. ఉదయం కొబ్బరి కాయ కుస్తీతో ప్రారంభమై రూ.11 వేల కుస్తీ వరకు కొనసాగాయి. చివరి కుస్తీ మహారాష్ట్రకు చెందిన లోకేష్ పాటిల్‌కు తెలంగాణ సిద్ధాపూర్‌కు చెందిన గోపాల్‌కు మధ్య హోరాహోరీగా కుస్తీ పోటీ జరిగింది. మహారాష్ట్రకు చెందిన లోకేష్ పాటిల్ విజయం సాధించడంతో రూ. 11 వేల నగదును బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బాన్సువాడ, జుక్కల్, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి మల్లయోధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

మహిళా మల్లయోధులు..

బాన్సువాడలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో చత్తీస్‌ఘడ్‌కు చెందిన మౌనిక, వరంగల్ చెందిన రమ్య తలపడ్డారు. చత్తీస్‌ఘడ్‌కు చెందిన మౌనిక విజయం సాధించింది. నిర్వాహకులు మౌనికకు రూ.2 వేల నగదును అందజేశారు. కుస్తీ పోటీలు తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నిర్వాహకులు మాసాని శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణరెడ్డి, గడిరెడ్డి, శేఖర్‌రెడ్డి, మట్ట సాయిలు, రెంజర్ల సాయిలు, అబ్బాయ్య, నర్సగొండ తదితరులున్నారు.

నేడు బోర్లంలో..

బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లం గ్రామంలో శనివారం కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మత్తడిపోచమ్మ జాతర మహోత్సవంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే కుస్తీపోటీలకు మల్లయోధులు పాల్గొనాలని కోరారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్‌లో శుక్రవారం కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. చుట్టు పక్కల మండలాల నుంచి మల్లయోధులు తరలిరావడంతో కుస్తీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. కుస్తీ పోటీల్లో గెలుపొందిన మల్లయోధులకు నిర్వాహకులు నగదును బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుస్తీ పోటీల నిర్వాహకులు విఠల్‌రెడ్డి, మనీశ్‌రెడ్డి, గజ్జెల జీవన్, రాములు, సాయిరెడ్డి, మనేందర్, సంగమేశ్వర్, హైమద్ తదితరులున్నారు.



బూర్గుల్‌లో..

నేడు మహమ్మద్‌నగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో శనివారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఊర పండుగల ఉత్సవాల్లో భాగంగా మల్లయోధుల కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం





ఎండ్రియాల్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, సురాయిపల్లిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మండల కేంద్రంతో పాటు చందాపూర్, సంగోజీవాడి, సంతాయిపేట్, ఎండ్రియాల్, చిట్యాల, బ్రహ్మజీవాడి, కరడ్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. నాయకులు శివాజీ, సంజీవులు, నారాయణరెడ్డి తదితరులున్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని సురాయిపల్లి, సురాయిపల్లి తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. మండల నాయకులు సంతోష్‌రెడ్డి, రఫీక్, ఫతియొద్దీన్, దశరత్‌నాయక్ తదితరులున్నారు.

రాజంపేటలో..

రాజంపేట : జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్టీ సెల్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నడిమి తండా గ్రామంలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నడిమి తండా పార్టీ ప్రెసిడెంట్ దేవి సింగ్, మాజీ ఉప సర్పంచ్ షేర్ సింగ్, ప్రధాన కార్యదర్శి బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డి రూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని రాఘవపల్లిలో బీజేపీ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉపాధిహామీ పనుల వద్ద బీజేపీ నాయకులు ప్రచారం చేస్తూ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రాజాగౌడ్, మల్లేశ్ తదితరులున్నారు.

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్(జుక్కల) : బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం పేర్కొన్నారు. కేంద్ర పథకాలను వివరిస్తూ బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు సంజయ్, అశోక్ పటేల్, నాయకులు తానాజీ, కృష్ణ పంతులు తదితరులున్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్) : మండలంలోని గౌరారం, గౌరారం తండా, మద్దెలచెరువు తదితర గ్రామాల్లో బీజేపీ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు అశోక్‌రాజ్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు అభినయ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్ల శివ తదితరులున్నారు.

పాఠశాలల్లో పనులు పూర్తవ్వాలి



మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశం

ఎల్లారెడ్డి : అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధులతో పాఠశాలల్లో మరమ్మతు పనులను త్వరగా ప్రారంభించాలని ఎంఈవో వెంకటేశం అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. పాఠశాలలకు మంజూరైన నిధులతో జూన్ 10వ తేదీలోగా పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో సురేందర్, ఎంపీడీవో లక్ష్మీ, ఎంపీవో ప్రకాష్, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు, ఏపీఎం ప్రసన్నరాణి, వీఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు.

పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో త్వరలోనే అమ్మ ఆదర్శ కమిటీలు నియమిస్తామని దీంట్లో భాగంగా తనిఖీలు చేస్తున్నామని ఎంపీడీవో గోపాల్ అన్నారు. శుక్రవారం పాఠశాలలు తనిఖీ చేశామన్నారు. మండలంలోని 51 పాఠశాలలో అమ్మ ఆదర్శ కరమిటీలు వేసి వాటి ద్వారా పాఠశాలలో మరమ్మతులు చేయిస్తామన్నారు. డ్వాక్రా గ్రామ సంఘాల మహిళలు అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షుడిగా ఉంటారన్నారు.

మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధి రాజేందర్

లింగంపేట(ఎల్లారెడ్డి) : మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకూడదని ఇన్స్‌పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. మానవ అక్రమ రవాణా, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురయ్యే సమస్యలు, మాదక ద్రవ్యాలు యువత వాడకం, సైబర్ నేరాలు, మానసిక ఆరోగ్యం తదితర విషయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. పిల్లలు సామాజిక మాధ్యమాలకు ఆకర్షితులు కాకుండా చదువుపై దృష్టిపెట్టేలా చూడాలన్నారు. క్రైం టోల్ ఫ్రీ నంబర్ 1930, బాల్య వివాహాలను అడ్డుకోవడానికి 1098, మహిళలపై వేధింపులకు 181 నంబర్లకు కాల్‌చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రమేశ్‌బాబు, ఏపీఎం శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు సులోచన తదితరులున్నారు.

సీఎం సభకు కాంగ్రెస్ నాయకులు



సీఎం సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజాంసాగర్(జుక్కల్) : సంగారెడ్డి జిల్లా శంకరంపేటలో సీఎం రేవంత్‌రెడ్డి జన జాతర సభకు శుక్రవారం జుక్కల్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. జుక్కల్ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు సీఎం సభకు వాహనాల్లో వెళ్లారు.
తాడ్వాయి(ఎల్లారెడ్డి) : జహీరాబాద్ పార్లమెంట్‌లోని శంకరంపేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జనజాతరకు తాడ్వాయి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. సీనియర్ నాయకులు మద్దిమహేందర్ రెడ్డి, వెంకట్‌రాం రెడ్డి, షౌకత్‌అలీ తదితరులున్నారు.
బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రం నుంచి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు శంకరంపేట్‌లో జరగనున్న సీఎం జన జాతర సభకు తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు గంగాధర్, మైనార్టీ నాయకుడు శేక్ లతీఫ్ పాషా ఆధ్వర్యంలో తరలివెళ్లారు.
బాన్సువాడ రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.
నస్రుల్లాబాద్(బాన్సువాడ) : సీఎం సభకు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందు రెడ్డి, సాయిలు, శివప్రసాద్, సత్యనారాయణ తదితరులున్నారు.
బాన్సువాడ : సీఎం సభకు నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి ఆర్టీసీ బస్సుల్లో, సుమోలలో తరలివెళ్లారు. పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి



వినతి పత్రం అందజేస్తున్న ఆటోడ్రైవర్లు

కామారెడ్డి అర్బన్ : ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ల జేఏసీ నాయకులు కలెక్టరేట్ పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆటో యూనియన్స్ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో కలెక్టరేట్ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆటో యూనియన్స్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోదాసు నర్సింలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు ఉమర్‌ఖాన్, సాయిరాం తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



దోమకొండ : మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అమ్మవారి రాజగోపుర శిఖర ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా సత్యనారాయణ వ్రతాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయ ప్రధాన అర్చకులు భావి కృష్ణమూర్తిశర్మ, అర్చకులు శరత్‌చంద్రశర్మ, ఆలయ కమిటీ డైరెక్టర్‌లు రాజిరెడ్డి, రాజయ్య, రాజనర్సు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి ఉత్సవాలు



బీబీపేట: మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న దుర్గాదేవి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, బలిప్రదానము, పూర్ణాహుతి, దేవతా పూజ, గర్త బీజన్యానం తదితర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అక్కడకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, గొల్ల, కుర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయం వద్ద అన్నదానం



భిక్కనూరు : మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఇటీవల ఆలయంలో నిర్వహించిన పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం సందర్భంగా భక్తులు సమర్పించిన ఒడి బియ్యంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి రాములు మాట్లాడుతూ 25 ఏళ్లుగా మండల కేంద్రంలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

శివనామ సప్తాహంలో ఎమ్మెల్యే



మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండలంలోని మొగా గ్రామంలో ఆరు రోజులుగా కొనసాగుతున్న అఖండ శివనామ సప్తాహంలో శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

వైభవంగా బారడి పోచమ్మ పండగ



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బారడి పోచమ్మ పండుగను శుక్రవారం భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, మహిళలు మండల కేంద్రంలో బోనాలతో ఆలయం వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం రైతులు ఎడ్లబండ్లతో ఊరేగింపు నిర్వహించారు.

ఘనంగా మత్తెడి పోచమ్మ జాతర



బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లంలో శుక్రవారం మత్తెడి పోచమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. రైతులు ఎడ్లబండ్లను అలంకరించి మత్తెడి పోచమ్మ గుడిచుట్టూ ప్రదక్షిణలు చేయించారు. కులసంఘాల ఆధ్వర్యంలో గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాన్సువాడ డివిజన్ చైర్మన్ కమటాల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు సుభాష్‌గౌడ్, గడ్డం సతీష్‌గౌడ్, వడ్ల లక్ష్మణ్ తదితరులున్నారు.

ఆంజనేయస్వామి, గోపాలకృష్ణ స్వామి విగ్రహాల జీర్ణోద్ధరణ



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి, గోపాలకృష్ణ స్వామి జీర్ణోద్ధరణ కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ సీతారామ శర్మ ద్వివేది, పార్శి విఠల్ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గడ్డమీది రాణి మహేష్ తదితరులున్నారు.

రామనవమి వేడుకల్లో కుంకుమ పూజలు



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో శ్రీ రామ నవమి వేడుకలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నక్క శ్రీనివాస్ తదితరులున్నారు.

కొండగట్టుకు పాదయాత్ర



భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్ నుంచి కొండగట్టు వరకు పాదయాత్రగా హనుమాన్ స్వాములు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్వాములు మాలధరించి నిత్యం పూజలు చేసి పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

సంక్షిప్తం


కాంగ్రెస్‌ను విమర్శించే హక్కులేదు

లింగంపేట(ఎల్లారెడ్డి): కన్నతల్లి కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు లేదని లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గతంలో సురేందర్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్‌లో చేరిన వ్యక్తి కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదన్నారు. మత్తడి పోచమ్మ ఆలయంకు వెళ్లే రోడ్డుకు రూ. 2.80 కోట్లు మంజూరైనట్లు ప్రకటించి ఆగమేఘాలమీద శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు వంద రోజుల్లో 200 బోర్లు వేయించి ప్రజల దాహం తీర్చారన్నారు. కార్యక్రమంలో నహీం, రాజు, కిరణ్, ప్రసాద్‌గౌడ్, ఖయ్యాం, నగేష్ తదితరులున్నారు.

భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరాలి

రామారెడ్డి : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు సాధించిన సదాశివనగర్ మండలం వడ్లూర్ ఎల్లారెడ్డి చెందిన కంచర్ల అఖిలను శుక్రవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా సన్మానించారు. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కంచర్ల సురేందర్ గౌడ్ కూతురు అఖిల రెండు రోజుల క్రితం వెల్లడించిన ఇంటర్ ఫలితాలు బైపీసీలో 990 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొంపల్లి మహేందర్ రెడ్డి, స్థానిక జెడ్పీటీసీ నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు సాయాగౌడ్, గైస్ రమేశ్ తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రమైన పిట్లం సంతలో శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ సాయాగౌడ్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజలు, వాహనదారులు ప్రతిఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పిట్లం శివారులో పిట్లం–బాన్సువాడ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు.

నేడు ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ ర్యాలీ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైక్ ర్యాలీనికి కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని వారు కోరారు.

బీఎస్ఎన్ఎల్ సేవలు వినియోగించుకోవాలి

బాన్సువాడ రూరల్ : బీఎస్ఎన్ఎల్ సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ సిబ్బంది శుక్రవారం బోర్లంలో ప్రచారం చేపట్టారు. గ్రామంలో బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇంటర్నెట్ వినియోగదారులు రూటర్లు కొనుగోలు చేసుకుని ప్లాన్‌లకు అనుగుణంగా సేవలు అందుకోవాలని కోరుతూ కరపత్రాలు అందజేశారు.